




# మీడియా సానుకూల దృక్పథాన్ని పెంచాలి

- దేశ సమైక్యతను ప్రోత్సహించే వార్తలు ఇవ్వాలి
- సమాజాన్ని చీల్చే ప్రయత్నాలు చేసేవారికి మీడియాలో ప్రాధాన్యం ఇవ్వకూడదు
- భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు
- వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ప్రతినిధులతో సమావేశం

**హైదరాబాద్ ఏప్రిల్ 10 నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్:** సమాజంలో సానుకూల దృక్పథం పెంపొందించేలా, ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెంచేలా మీడియా కృషి చేయాలని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు సూచించారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా తెలంగాణ ప్రతినిధులు గురువారం వెంకయ్యనాయుడు ని హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ప్రచురించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ ప్రతిని వెంకయ్యనాయుడు కి అందించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాలు సంచనాలకు దూరంగా, వాస్తవాలకు దగ్గరగా సమాచారాన్ని ఇవ్వాలన్నారు. సమాజ నిర్మాణంలో, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాల్సిన మీడియా విశ్వసనీయతను పోగొట్టుకోకూడదని సూచించారు. పాత్రికేయులు నిత్యం దేశహితాన్ని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. దేశానికి హాని కలిగించే వార్తలను, సమాచారాన్ని ప్రోత్సహించకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆ ప్రభుత్వం మన దేశానిదని గ్రహించాలని, అందుకే దేశానికి హాని కలిగించే విధంగా వార్తలు రాయకూడదని సూచించారు. దేశ సమైక్యతను ప్రోత్సహించే వార్తలు, ప్రకృతి వనరులను పరిరక్షించే విధంగా ప్రోత్సహించే వార్తలు రావాలన్నారు. జర్నలిజం అంటే ఏ ఇజం వైపు మొగ్గు చూపకుండా నిజం మాత్రమే వినిపించే, చూపించే విధంగా ఉండాలి. కొంతమంది నేతలు సమాజాన్ని చీల్చే విధంగా, కులమత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నారు. జర్నలిస్టులు అటువంటి వారికి ఏమాత్రం ప్రాధాన్యం ఇవ్వకూడదు. జాతీయతా భావాన్ని పెంచే విధంగా, సమాజాన్ని ఐక్యంగా ఉంచడానికి పాటుపడే నేతలకు మద్దతుగా జర్నలిస్టులు, మీడియా ఉండాలని సూచించారు.

**ఒకే దేశం-ఒకే ఎన్నికతో ప్రయోజనం**

ఒకేదేశం-ఒకే ఎన్నిక ప్రతిపాదనపై ఇటీవల దేశవ్యాప్తంగా చర్చజరుగుతుండడంపై స్పందిస్తూ జమిలి ఎన్నికల వల్ల చాలా ప్రయోజనం ఉందన్నారు. కొన్ని పార్టీలు ఈ ప్రతిపాదనను వ్యతిరేకించడం హేతుబద్ధంగా లేదని చెప్పారు. ప్రాంతీయ పార్టీలకు ముప్పు అన్న వాదనలో పసలేదన్నారు. ఒకేసారి కేంద్రానికి, రాష్ట్రాలకు ఎన్నికలు నిర్వహించినా కేంద్రంలో ఎవరికి ఓటువేయాలో, రాష్ట్రంలో ఎవరికి ఓటు వేయాలో ప్రజలు వివేచనతో, విచక్షణతో నిర్ణయం తీసుకోగలరని స్పష్టం చేశారు. జమిలి ఎన్నికలను వ్యతిరేకించడం అంటే ప్రజల విజ్ఞతను ప్రశ్నించడమే అన్నారు. లోక్ సభకు, ఏదైనా రాష్ట్రానికి ఒకేసారి ఎన్నికలు జరిగినా కేంద్రంలో ఒక పార్టీని, రాష్ట్రంలో మరో పార్టీని ఎన్నుకున్న సందర్భంగా గతంలో చాలా ఉన్నాయని ఉదాహరణలను ఉటంకించారు.

**మాతృభాషకు ప్రాధాన్యం ఇవ్వాలి**

మాతృభాషకు ప్రాధాన్యం ఇవ్వాలని వెంకయ్యనాయుడు చెబుతూ నూతన విద్యావిధానం మాతృభాషలో ప్రాథమిక విద్యబోధనను తప్పనిసరి చేయడం మంచి పరిణామాన్నారు. త్వరలోనే సాంకేతిక విద్యకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు కూడా మాతృభాషలోనే వస్తాయన్నారు. బ్రిటిష్ వలసపాలకులు పోతూ పోతూ ఆంగ్లభాషను మనపై రుద్ది వెళ్లారని, సంపదను కొల్లగొట్టుకుని వెళ్లడమే కాకుండా కొంత మంది మనసులను కూడా దోచుకుని వెళ్లారని, అందుకే వారు రుద్దిన చరిత్రకే ప్రాచుర్యం కల్పిస్తున్నారని చెప్పారు. అలెగ్జాండర్, రాబర్ట్ క్లైవ్ వంటి వారిని గ్రేట్ అన్నారని, మన ఛత్రపతి శివాజీ, మన వీరపాండ్య కట్టబ్రహ్మన, మన అల్లూరి సీతారామరాజు, మన రాణా ప్రతాప్ సింగ్, మన కొమరం భీం, మన రాణీ రుద్రమదేవి గొప్పవారు కాదా అని ప్రశ్నించారు. ఇప్పుడు పరిస్థితుల్లో మార్పు వచ్చిందని, ప్రజలు వాస్తవాలు గ్రహిస్తున్నారని చెప్పారు. మాతృభాష పట్ల ప్రజల్లో మమకారం పెరుగుతోందని చెప్పారు. మాతృభాషలో మాట్లాడుతూ మిగిలిన ఎన్ని భాషలైనా నేర్చుకోవచ్చన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులన్నీ తెలుగులోనే ఇవ్వాలని, తెలుగు భాషకు మరింత ప్రాధాన్యం పెరగాలంటే తెలుగు మాధ్యమంలో బోధనకు, రాయితీల పథకాలకు ముడిపెట్టాలని సూచించారు.

**వక్ఫ్ సవరణ చట్టంపై**

వక్ఫ్ సవరణ చట్టంపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ విశాల హితాన్ని దృష్టిలో ఉంచుకుని దీన్ని ఎవరూ వ్యతిరేకించ కూడదన్నారు. ధర్మకార్యాలకు ఇచ్చిన ఆస్తులు దుర్వినియోగం కాకుండా చూసేందుకు తీసుకొచ్చిన ఈ చట్టాన్ని అందరూ గౌరవించాలన్నారు. వక్ఫ్ ఆస్తులు కొంత మంది స్వార్థపర వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా చూడడమే ఈ చట్టం ఉద్దేశమన్నారు.

**రాజ్యాంగాన్ని గౌరవించాలి**

మావోయిస్టుల శాంతి ప్రతిపాదనపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ ప్రజలు శాంతిని స్వాగతిస్తారని, ఆయుధం పట్టడమే అసలు సమస్య అని, వారు ఆయుధాలు వీడాలని అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించాలన్నారు. తమ సిద్ధాంతం బలమైనది అని విశ్వసించినప్పుడు ప్రజల తీర్పు కోరాలని, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే ఎన్నికల్లో పోటీ చేసి ప్రజల మద్దతు కోరాలని అన్నారు.

**భాష హుందాగా ఉండాలి**

కొంత మంది రాజకీయ నేతలు వాడుతున్న అభ్యంతకర భాషపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ రాజకీయాల్లో ఉన్నప్పుడు భాష హుందాగా ఉండాలన్నారు. బూతులు మాట్లాడే నేతలకు పోలింగ్ బూత్ లలో సమాధానం చెప్పాలని తాను ఎప్పుడూ చెబుతుంటానని, ప్రజలు అలాంటి నేతలకు బుద్ధి చెప్పడం మనం చూశామని చెప్పారు.

కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా తెలంగాణ గౌరవ అధ్యక్షులు నందనం కృపాకర్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సిద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ అధ్యక్షుడు జోశ్యుల బాలకృష్ణ, హైదరాబాద్ కార్యదర్శి పి. కోటిరెడ్డి పాల్గొన్నారు.

# కంచ గచ్చిబౌలి భూములను పరిశీలించిన కేంద్ర కమిటీ

- హెచ్ సీయూ అధికారులతో భేటీ అయిన బృందం
- విద్యార్థులు, పర్యావరణవేత్తలతో సీఈసీ సమీక్ష
- రాజకీయ పార్టీల వినతులు స్వీకరించిన కేంద్ర కమిటీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 10:** సుప్రీం కోర్టు నియమించిన కేంద్ర సాధికార కమిటీ సభ్యుల బృందం గురువారం కంచ గచ్చిబౌలి భూములను పరిశీలించింది. సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ (సిఇసి) చైర్మన్ సిద్ధాంత దాస్ నేతృత్వంలో నలుగురు సభ్యుల బృందం గంటకు పైగా క్షేత్రస్థాయి పరిశీలన జరిపింది. సీఈసీ సభ్యుల బృందం తనిఖీ నేపథ్యంలో హెచ్సీయూ వద్ద కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో కమిటీ సభ్యులను ఎవరూ కలవకుండా పోలీసులు ఆంక్షలు విధించారు. ఈస్ట్ క్యాంపస్ వైపు వెళ్లే రోడ్డును పోలీసులు మూసివేశారు. క్యాంపసులో ఎలాంటి సమావేశాలు జరగకుండా పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. కాగా కమిటీ బృందాన్ని కలవకుండా పోలీసులు ఆంక్షలు విధించడం పట్ల విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించి చెట్లు నరికివేశారనే ఆరోపణలపై కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పరిశీలించడానికి బుధవారమే హైదరాబాద్ చేరుకున్న సుప్రీంకోర్టు నియమించిన సెంట్రల్ సాధికార కమిటీ సభ్యుల బృందం గురువారం ఉదయం గచ్చిబౌలిలోని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి చేరుకుంది. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం జూబ్లీహిల్స్ లోని ఎంసిహెచ్ఆర్డి సెంటరులో సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల జేఏసీ నాయకులు, అధికారులు, పర్యావరణవేత్తల అభిప్రాయాలను సేకరించింది. సాయంత్రం తాజ్ కృష్ణ హోటల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఇచ్చిన నివేదికలను స్వీకరించింది. 16వ తేదీ నాటికి సుప్రీంకోర్టుకు సమగ్ర నివేదికను సమర్పిస్తుంది. తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టిజిఐఐసి) బోర్డులను ఏర్పాటు చేసింది. ఆ భూమి తెలంగాణ ప్రభుత్వానికి చెందినదని, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఉద్దేశించబడిందని పేర్కొంది. ఈ నెల 3వ తేదీన సుప్రీంకోర్టు కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల నరికివేత, అభివృద్ధి కార్యకలాపాలను తదుపరి నోటీసు వచ్చేవరకు నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇక్కడి పరిస్థితిపై సమగ్ర వివరాలు సేకరించడానికి సీఈసీ రెండు రోజుల పర్యటనలో భాగంగా అధికారులు, విద్యార్థి సంఘాలు, పర్యావరణ వేత్తలు, వివిధ రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరుపుతారు.

# నగరంలో భారీ వర్షం..

**హైదరాబాద్ ఏప్రిల్ 10 నవభూమి-** హైదర్షాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఈదురు గాలుతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. దీంతో పెద్ద పెద్ద చెట్టు విరిగిపడిపోతున్నట్లు మీడియాలో కథనాలు వెల్లువెత్తాయి. అలాంటి వేళ.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్పందించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

హైదరాబాద్, ఏప్రిల్ 10: వేసవి కాలం. ఎండలు మండిపోతున్నాయి. దీంతో హైదరాబాద్ నగర జీవికి ఉక్క పోతతో ఓ విధమైన అసౌకర్యానికి గురవుతున్నాడు. అలాంటి వేళ.. హైదరాబాద్ మహానగరంలో గురువారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఉక్కబోతను ఎదుర్కొన్న నగర జీవి కొద్దిసేపు చల్లని గాలులను ఆస్వాదించాడు.

# అల్వాల్ ప్రాంత అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటాం

## శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి





**అల్వాల్, నవభూమి ప్రతినిధి , ఏప్రిల్ 10 :** మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలోని అల్వాల్ ప్రాంతంలో సమస్యలు పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి చెప్పారు . గురువారం మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అల్వాల్ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి నంది కంటి శ్రీధర్ తో కలిసి పలు కార్యక్రమంలో పాల్గొన్నారు మొదట ఓల్డ్ ఆల్వాల్ ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన చలివేంద్రమును ప్రారంభించారు వేసవిలో ఈ చలివేంద్రాలు బాటసారులకు దహార్తి నుండి ఎంతో వెసులుబాటు ఉంటుందని ఆయన తెలియపరిచారు వెంకటాపురంలో కూడా చలివేంద్రం ప్రారంభించారు వెంకటాపురం ఆదర్శనగర్ లో ఏర్పాటుచేసిన డ్రైన్ బాక్స్ పనులను సమీక్షించారు ఈ కార్యక్రమంలో యాదగిరి గౌడ్ డోలి రమేష్ సూర్య ప్రకాష్ రెడ్డి శరణ్ గిరి ప్రేమ్ కుమార్ సాజిత్ సురేష్ సత్యనారాయణ లోకేష్ తదితరులు పాల్గొన్నారు

# రేణుకా ఎల్లమ్మ పొచమ్మ కళ్యాణానికి ఎంపి ఈటల రాజేందర్‌కు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 10:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలో గాజులరామారం లో శ్రీ రామ్ నగర్ ఎ శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ పోచమ్మ కళ్యాణ మహోత్సవం ఆహ్వాన పత్రిక అంబేద్కర్ జన్మదిన కార్యక్రమానికి ఆహ్వాన పత్రికను ఎంపీ ఈటల రాజేందర్ కి గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గారితో పాటు కలిసి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గిరి వర్ధన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు: నేమూరి సతీష్ గౌడ్ , నేమూరి నరేష్ గౌడ్ నేమూరి రమేష్ గౌడ్ , సురిగి లక్ష్మణ్ గౌడ్ ధార రాజేష్ ఖన్నా తదితర నాయకులు పాల్గొన్నారు

# అంబేద్కర్ విగ్రహాలకు మరమ్మతులు చేయాలి: పిల్లి లాలయ్య

**బూర్గంపాడు ఏప్రిల్ 10 నవభూమి:** బూర్గంపాడు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జమలారెడ్డికి, మాల మహానాడు మండల అధ్యక్షుడు పిల్లి లాలయ వినతి పత్రాన్ని అందజేశారు

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలి

■ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆత్మీయ సమావేశం







**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 10:** బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్ లో నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు తరలిరావాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం నేతలు పిలుపునిచ్చారు. మియాపూర్ లోని అతిథి బాంకెట్ హాలులో గురువారం ఆత్మీయ కలయిక పేరుతో శేరిలింగంపల్లి నియోజకవర్గం సన్నాక సమావేశం ఏర్పాటు చేశారు. సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు కొమిరిశెట్టి సాయిబాబా, మాధవరం రంగారావుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి రంగారావు, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా సాయిబాబా, రంగారావు, ఇతర నాయకులు మాట్లాడుతూ ఏప్రిల్ 27న జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ప్రతి డివిజన్ నుండి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లి సభను విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మిద్దెల మల్లారెడ్డి, మారబోయిన రవి యాదవ్, పురుషోత్తం యాదవ్, వాలా హరీష్ రావు, పారునంది శ్రీకాంత్, బాబుమోహన్ మల్లేష్, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, రవీందర్ యాదవ్, గుర్ల తిరుమలేష్, శేఖర్ గౌడ్, గోపరాజు శ్రీనివాసరావు, రోజా, బాబుమియా, జమీర్, భద్రయ్య, కెఎన్ రాములు, పెద్ద భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ చంద్రబోస్ నగర్‌లో చలివేంద్రం

■ డి సురేష్ నాయక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు

■ ప్రారంభించిన పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 10:** మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సురేష్ నాయక్ జ్ఞాపకార్థం డి.సురేష్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రంను ఏర్పాటు చేశారు. మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నగేష్.డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రంను ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్, ట్రస్ట్ సభ్యులతో కలిసి పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. అనంతరం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాదాపూర్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ నగరంలో రోజు రోజుకూ ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం గొప్ప కార్యక్రమం అని ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులను అతిథులు అభినందించారు. ఈ చలివేంద్ర ప్రారంభోత్సవం కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ కోఆర్డినేటర్ మూగల రఘునందన్ రెడ్డి, సీనియర్ నాయకులు గౌస్, సాజిద్ అలీ, సౌందర్య రాజన్, ట్రస్టు సభ్యులు డి.రవి, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

# బోడకొండలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

■ మాజీ ఉప సర్పంచ్ బద్రీనాథ్ గుప్తా



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 10 (నవభూమి ప్రతినిధి):** రైతుల సౌకర్యార్థం బోడకొండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని గ్రామ మాజీ ఉపసర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు వనపర్తి భద్రినాద్ గుప్తా డిమాండ్ చేశారు. గురువారం ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి మంచాల మండలం బోడకొండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం ఈసారి పక్క గ్రామాల్లో ఏర్పాటు చేయడానికి ఏర్పాట్లు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. బోడకొండ సెక్టార్ క్రింద అత్యధిక ధాన్యం పొందడం జరుగుతుందని అన్నారు. అందుకే గత ప్రభుత్వాలు 20 సంవత్సరాల నుంచి ఇక్కడే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకేపీ కేంద్రం ద్వారా ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ధాన్యం కొనుగోళ్ల కోసం ఇక్కడ రైతు వేదిక భవనం కూడా నిర్మించి రైతులకు అందుబాటులో తెచ్చినట్లు చెప్పరు. ఈసారి కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బోడకొండ గ్రామంలో ఏర్పాటు చేయాలని మండల వ్యవసాయ అధికారులను కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు ఆంబోతు రమేష్, కోర్ర జహవర్ నాయక్, రమేష్ నాయక్, ప్రబాకర్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతికి రావాలని కార్పొరేటర్‌కు దమ్మదీప బుద్ధి విహారం కమిటీ ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 10:(నవభూమి ప్రతినిధి)** అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆహ్వాన పత్రిక బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి కి అందజేసిన దమ్మ దీప బుద్ధ విహార కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో నవాబ్ భాయ్ సంతోష్ రాజా బాయ్ సంగ్రామ్ సచిన్ ఆనంద్ బంటి గౌతమ్ తదితర నాయకులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాస పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

## ఎస్సీసెల్ అధ్యక్షులు కుండ భానుచందర్



**మేడ్చల్ - ఏప్రిల్ 10:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు రాజీవ్ యువ వికాస్ పేరుతో యువకులందరికీ సబ్సిడీ రుణాలను అందించడం చాలా ఆనందించదగ్గ విషయమని గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువకులు స్వయం శక్తితోఎదగాలనుకునే ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రతి ఒక్కరు సొంతంగా వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడ్డానికి ప్రభుత్వం చక్కటి అవకాశాన్ని కల్పిస్తుందిన్నారు. సబ్సిడీ రుణాలు యువతకు అన్ని రకాల ఉపాధి కల్పనకు తోడ్పడుతాయని భానుచందర్ తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాల పాటు సబ్సిడీ రుణాలు ఇవ్వకుండా నిధులను పక్కదారి పట్టిస్తూ నిరుద్యోగ యువత జీవితంలో నిరాశ నింపింది న్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క యువతను ఆర్థికంగా నిలబెట్టేందుకు వారికి సహాయం కింద ఈ యొక్క సబ్సిడీ రుణాలను అందించడం ఎంతో సంతోషకరమని భానుచందర్ పేర్కొన్నారు. రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్క యువత ఈ ఒక చక్కటి అవకాశాన్ని వినియోగించుకొని జీవితంలో కొత్త వెలుగులు నింపుకోవడానికి మంచి అవకాశం అని కూడా ఆయన తెలిపారు. ఏప్రిల్ 14వ తేదీ వరకు చివరి తేదీ అని, అలాగే దరఖాస్తులు అన్ని మీసేవ కేంద్రాలలో, మున్సిపల్ గ్రామపంచాయతీ ఆఫీస్ లలో కూడా స్వీకరిస్తారని ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొని ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుండ్లపోచంపల్లి మున్సిపల్ పట్టణ ప్రజలందరికీ తెలుపుతున్నట్లు కుండ భానుచందర్ పేర్కొన్నారు.

# తరగతుల బహిష్కరణ

## కాంట్రాక్ట్, పార్ట్‌టైం అధ్యాపకుల నిరసన

**ఖమ్మం, నవభూమి, ఏప్రిల్ 10:** కాకతీయ యూనివర్సిటీలో 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు, పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించకుండా ప్రభుత్వం తెచ్చిన జీఓ 21కి వ్యతిరేకంగా బుధవారం హైదారాబాద్ తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయం దగ్గర జరిగిన ఆందోళనలో కాంట్రాక్టు అధ్యాపకులను అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసన గా గురువారం స్థానిక యూనివర్సిటీ పీజీ, వ్యాయామ కళాశాలల అధ్యాపకులు తరగతులను బహిష్కరించి కళాశాల బందు పాటించారు. సందర్భంగా కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకులు మాట్లాడుతూ 30 ఏళ్ళుగా యూనివర్సిటీ లో పనిచేస్తూ అన్ని అర్హతలు కలిగి ఉన్నప్పటికీ ఉద్యోగ భద్రత కల్పించకుండా నేరుగా నియామకాలు చేపట్టే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు

# బిఆర్ బాస్కిన్-రాబిన్స్ బాస్కిన్ రాబిన్స్ ఇండియా సమ్మర్ రేంజ్‌ను ప్రారంభించి, పోర్ట్‌ఫోలియోలో జెలాటోను పరిచయం చేసింది

**ఖైరతాబాద్ ఏప్రిల్ 10( నవభూమి ప్రతినిధి)-** బిఆర్ బాస్కిన్-రాబిన్స్ ఇండియా సమ్మర్ రేంజ్‌ను ప్రారంభించింది, పోర్ట్‌ఫోలియోలో జెలాటోను పరిచయం చేసిందిబ్రాండ్ ,గెలతోస్ సందేశ్ ప్రారంభించింది భారతదేశంలో ప్రీమియం డెజర్ట్ డెస్టినేషన్‌గా స్థిరపడాలని లక్ష్యంగా పెట్టుకుంది, భారతదేశపు అతిపెద్ద ఐస్‌క్రీమ్ బ్రాండ్ బాస్కిన్ రాబిన్స్, వేసవి సీజన్ కోసం తన సరికొత్త జెలాటో రేంజ్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ లాంచ్ ద్వారా, బ్రాండ్ భారతదేశంలో ప్రీమియం డెజర్ట్ డెస్టినేషన్‌గా స్థిరపడేందుకు తన ప్రయాణాన్ని కొనసాగించాలని లక్ష్యంగా పెట్టుకుంది, దాని సమర్పణలను విస్తరిస్తుంది మరియు సాంప్రదాయ ఐస్ క్రీం శ్రేణులను దాటి ఆనందం యొక్క సరిహద్దులను ముందుకు తీసుకువెళుతుంది. 25 ముగింపు దశకు చేరుకోవడంతో, బాస్కిన్-రాబిన్స్ సంవత్సరానికి 20% అగ్రశ్రేణి వృద్ధిని అంచనా వేస్తోంది మరియు సంవత్సరానికి రెండంకెల విస్తరణపై దృష్టి సారిస్తోంది. వేసవి శ్రేణి కోసం, బాస్కిన్ రాబిన్స్ మూడు కొత్త కేటగిరీల జెలాటో ఆఫర్‌లను పరిచయం చేసింది: గెలాటో ఫ్లేవర్స్, జెలాటో సండేస్ మరియు కిడ్స్ రేంజ్ స్పెషల్ జెలాటో సండేస్. కొత్త గెలాటో రేంజ్ రిచ్, వెల్వెట్ టెక్చ్సర్‌లు మరియు బోల్డ్ ఫ్లేవర్‌లను కలిగి ఉంది, ప్రతి ఒక్కటి ప్రామాణికమైన ఇటాలియన్ అనుభవాన్ని అందించడానికి ప్రీమియం పదార్థాలతో రూపొందించబడింది. ప్రవేశపెట్టిన జిలాటో రుచులలో చాక్లెట్ రోస్టెడ్ హాజెల్‌నట్ బ్లూబెర్రీ చీజ్‌కేక్ జెలాటో ఉన్నాయి.అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల ప్రాధాన్యతలకు అనుగుణంగా క్షీణించిన టాపింగ్‌లు మరియు అల్లికలతో లేయర్‌గా ఉండే విలాసవంతమైన జెలాటో సండేస్ వీటిని పూర్తి చేస్తాయి. చాక్లెట్ %డ% రోస్టెడ్ హాజెల్‌నట్, చీజ్‌కేక్‌లో బెర్రీ మీ, మరియు మ్యాంగో %డ% క్రీమ్ జెలాటో సండేస్ ప్రతి ఒక్కటి వాటి సిగ్నేచర్ జెలాటో బేస్‌ను నిర్దిష్ట టాపింగ్స్ నుటెల్లా మరియు పంచదార పాకం గింజలు, బ్లూబెర్రీ కంపోట్ మరియు చీజ్ క్యూబ్‌లు లేదా మ్యాంగో కంపోట్ మరియు ఏంజెల్ కేక్‌లతో పూర్తి చేస్తాయిబీ అన్నీ చాక్లెట్ పూతతో కూడిన ఊక దంపుడు అలంకరణలతో పూర్తి చేయబడ్డాయి. పిల్లల కోసం అద్భుత కథల ప్రేమను గుర్తిస్తూ, బ్రాండ్ పిల్లల జెలాటో సండే శ్రేణికి కొత్త ప్రవేశకులను పరిచయం చేసింది, ఇది స్ట్రాబెర్రీ కంపోట్ మరియు రంగురంగుల రత్నాలతో కూడిన కాటన్ మిఠాయి వండర్‌ల్యాండ్ జెలాటో సండే, అలాగే సాల్టెడ్ కారామెల్ %డ% బ్రౌనీ గెలాటో సండేను గూయ్ బ్రౌనీ ఫడ్జ్ బిట్స్‌తో అందిస్తుంది.గ్రేవిస్ గ్రూప్ (బాస్కిన్ రాబిన్స్) యొక్క సి ఈ ఓ. మోహిత్ ఖట్టర్ మాట్లాడుతూ, "స్థిరమైన మార్కెట్ విశ్లేషణ మరియు ప్రత్యక్ష కస్టమర్ ఫీడ్‌బ్యాక్ ద్వారా వినియోగదారుల ప్రాధాన్యతలను అభివృద్ధి చేయడంపై లోతైన అవగాహనను మేము పెంపొందించుకున్నాము. ఈ అంతర్దృష్టి మా ఆవిష్కరణ వ్యూహాన్ని నడిపిస్తుంది, ఈ అద్భుతమైన ఎంపికను ప్రారంభించడంలో మాకు సహాయపడింది. మారుతున్న ప్రాధాన్యతలను అంచనా వేయగల వాటికి ప్రతిస్పందించే మా సామర్థ్యం భారతీయ మార్కెట్లో డెజర్ట్ ఆవిష్కరణలో మమ్మల్ని ముందంజలో ఉంచుతుంది మరియు అన్ని వయసుల వారికి ప్రీమియం, వినూత్న అనుభవాలను ఏడాది పొడవునా అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము.భారతదేశం ఉపఖండంలో కంపెనీ 1000వ స్టోర్‌ను ప్రారంభించినందున గత సంవత్సరం బాస్కిన్ రాబిన్స్‌కు ఒక మైలురాయి సంవత్సరం. 24-25లో 120 కొత్త స్టోర్లు ప్రారంభించబడ్డాయి మరియు ఆవిష్కరణ మరియు ప్రీమియమైజేషన్‌పై దృష్టిని కొనసాగించడంతో, కంపెనీ 26 కోసం బలమైన రెండంకెల వృద్ధిని అంచనా వేస్తుంది. బ్రాండ్ తన పాదముద్రను విస్తరిస్తోంది మరియు ఇప్పుడు భారతదేశంలోని 290కి పైగా నగరాల్లో భారతీయ మార్కెట్ అంతటా గణనీయమైన ఉనికిని కలిగి ఉంది. రిటైల్ పార్లర్‌లు ప్రాథమిక ఆదాయ చోదకంగా ఉన్నప్పటికీ, బాస్కిన్ రాబిన్స్ తన ప్యాకేజ్డ్ కన్స్యూమర్ గూడ్స్ విభాగం సంస్థాగత/ ఛానెల్‌ని స్థిరంగా అభివృద్ధి చేసింది, ఇందులో హెూటళ్ళు, రెస్టారెంట్లు, ఆసుపత్రులు మల్టీప్లెక్స్‌లతో భాగస్వామ్యం ఉంది.బాస్కిన్ రాబిన్స్‌త్తగా ప్రారంభించబడిన జెలాటో శ్రేణి ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని బాస్కిన్ రాబిన్స్ పార్లర్‌లలో ధరల శ్రేణితో అందుబాటులో ఉంది.బాస్కిన్ రాబిన్స్ గురించి:బాస్కిన్ రాబిన్స్




1993లో గ్రావిస్ గ్రూప్‌తో జాయింట్ వెంచర్ ద్వారా భారతదేశంలోకి ప్రవేశించారు. ఉత్తర అమెరికా వెలుపల మొదటి తయారీ కర్మాగారం పూణే సమీపంలో ప్రారంభించబడింది. 1000కి పైగా పార్లర్‌లతో 290కి పైగా నగరాల్లో రుచికరమైన మరియు సంతోషకరమైన ట్రీట్‌లను అందిస్తోంది, బాస్కిన్ రాబిన్స్ నేడు భారతదేశంలోని అతిపెద్ద క్వ ఎస్ ఆర్ చైన్‌లలో ఒకటి మరియు ఇప్పటి వరకు ఐస్ క్రీమ్ పరిశ్రమలో అతిపెద్దది. పార్లర్‌లతో పాటు, మీరు 5000కి పైగా ప్రముఖ రిటైల్ (ఆధునిక వాణిజ్యం, హైపర్‌మార్కెట్లు మరియు జనరల్ ట్రేడ్) టచ్ పాయింట్‌లతో పాటు భారతదేశంలోని అగ్రశ్రేణి హాస్పిటాలిటీ, మల్టీప్లెక్స్ మరియు ఎయిర్‌లైన్ కంపెనీలలో బాస్కిన్ రాబిన్స్‌లను కనుగొనవచ్చు. బాస్కిన్ రాబిన్స్ బహుళ ఫుడ్ అగ్రిగేటర్ మరియు ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లలో కూడా ప్రముఖ ఉనికిని కలిగి ఉంది. భారతదేశంతో పాటు, నేపాల్, శ్రీలంక, మాల్దీవులు మొదలైన సార్క్ ప్రాంతంలోని ఇతర దేశాలకు కూడా గ్రావిస్ బాస్కిన్ రాబిన్స్ ఉత్పత్తులను ఎగుమతి చేస్తుంది.భారతదేశం దాని చుట్టుపక్కల ఉన్న ఇతర దేశాల కోసం బ్రాండ్ బాస్కిన్ రాబిన్స్‌ను తయారు చేయడానికి అధికారం కలిగిన అతికొద్ది మంది తయారీదారులలో

స్కైలా పెరీరా: skyla.pereira@adfactorspr.com

# నెలకు ఒక్కొక్కరికి 5 కిలోల ఆహార ధాన్యాలు కేంద్ర ప్రభుత్వ వాటాగా వస్తున్నాయి

## ■ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 10, (నవభూమి ప్రతినిధి) :** నెలకు ఒక్కొక్కరికి 5 కిలోల ఆహార ధాన్యాలు కేంద్ర ప్రభుత్వ వాటాగా వస్తున్నాయని, దీని కోసం కేంద్ర ప్రభుత్వం భరించే వార్షిక ఆహార సబ్సిడీ సుమారు రూ. 2.13 లక్షల కోట్లని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. బిజెపి బస్తీ బాట (బస్తీ చలో అభియాన్) కార్యక్రమంలో భాగంగా బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీ నగర్ బస్తీలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పర్యటించారు. బస్తీ బాట సందర్భంగా శ్రీ శ్రీ నగర్ కు విచ్చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు నీ బస్తివాసులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం బస్తీలో ఉన్న హనుమాన్ ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు డివిజన్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. బస్తీలో ఉన్న (రేషన్ షాప్) ఆహార ధాన్యాల పంపిణీ కేంద్రంని సందర్శించి అక్కడకి వచ్చిన ప్రజలకు ప్రధానమంత్రి గరీబ్ అన్న కళ్యాణ్ యోజన కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా వస్తున్న సన్న బియ్యం పంపిణీ చేశారు. ఐదు సంవత్సరాల పాటు అంత్యోదయ అన్న యోజన 81.35 కోట్ల మంది లబ్ధిదారులకు ఉచిత ఆహార ధాన్యాలను అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో ఉచితంగా బియ్యం, ఇతర ఆహార ధాన్యాలు ప్రజలకు అందిస్తూ మొత్తం రూ. 11.80 లక్షల కోట్ల వరకు సబ్సిడీ భారాన్ని ప్రజలకోసం భరిస్తుందని తెలియజేశారు. బస్తీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రాజేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా వాటిని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు రమేష్, డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ కుమార్, డివిజన్ నాయకులు శ్రీశైలం, వాణి నాయుడు, నాగరాజు, అనిల్, విజయ్, రాజు, రమేష్, ప్రసాద్ బస్తీ వాసలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం ,మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో కుత్బుల్లాపూర్ అభివృద్ధి:ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్- ఏప్రిల్ 10:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఈ రోజు నియోజకవర్గం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.అనునిత్యం అణగారిన వర్గాల అభివృద్ధికి అండగా ఉంటానని అలాగే నియోజకవర్గంలో స్థానిక సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు..సిఎం రెవంతరెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గార్ల నాయకత్వంలో కుత్బుల్లాపూర్నియోజకవర్గం గణనీయంగా అభివృద్ధి చెందుతుందాన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, సంక్షేమ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

## తుర్కపల్లిలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 10 :** 133 డివిజన్ మచ్చ బొల్లారం లోని తుర్కపల్లిలో జై భీమ్ జై బాబు జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు మొదటగా బాపు అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలు వేసి కార్యక్రమం ప్రారంభించారు ముఖ్యఅతిథిగా చంద్రశేఖర రావు హాజరైనారు వారు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన అభివృద్ధి పనులను వారికి విన్నవించారు రాజ్యాంగ హక్కులను పౌరులకు అందజేయుట భావ ప్రకటనను పౌరులందరికీ సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని కల్పించుట రాజ్యాంగంలో పొందుపరచాలని వారికి విన్నవించారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ నిమ్మ అశోక్ రెడ్డి ,బొబ్బిలి సురేందర్ రెడ్డి కేబుల్ శేఖర్ ఉదయ్ కుమార్ మధు వెంకటేష్, దేవేందర్ , వివి రావు , శకుంతల నాయుడు కవిత, అరుణ సంధ్య, పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు





## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభని విజయవంతం చేయాలి

■ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 10, (నవభూమి ప్రతినిధి) :** ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్ళి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు ఆదేశాల మేరకు




గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ లోని అతిధి ఫంక్షన్ హాల్ లో మాజీ కార్పొరేటర్ రంగా రావు అధ్యక్షతన జరిగిన బీ.ఆర్.ఎస్ ముఖ్య నాయకుల ఆత్మీయ కలయిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రోజా దేవి, మాజీ కార్పొరేటర్ సాయి బాబా, సుబ్బారాజు, రవి యాదవ్, హరీష్ రావు, పెద్ద భాస్కర్ రావు, సంతోష్ రావు, రాములు గౌడ్, లక్ష్మణ్, జగదీష్, సమ్మాద్, కాజ, నాగభూషణం, శంకర్ గౌడ్, రాము, శ్రీను, రాజు, మునేష్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## అనిల్ రావిపూడి, రోజా న్యాయనిర్ణేతలుగా డ్రామా జూనియర్స్ సీజన్ 8

■ ఈ శనివారం రాత్రి 9 గంటలకు. మీ జీ తెలుగులో!

**హైదరాబాద్ ఏప్రిల్ 10 నవభూమి :** తెలుగు ప్రేక్షకులకు ఎప్పటికప్పుడు సరికొత్త కార్యక్రమాలని అందిస్తూ వినోదం పంచుతున్న ఛానల్ జీ తెలుగు. చిన్నారుల్లోని ప్రతిభను వెలికితీస్తూ ప్రేక్షకాదరణతో విజయవంతంగా 7 సీజన్లు పూర్తి చేసుకున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్ కొత్త సీజన్ 8 ఏప్రిల్ 12న, ప్రారంభం కానుంది , ప్రతి శనివారం రాత్రి 9 గంటలకు, మీ జీ తెలుగులో! సంవత్సరాల నుంచి ప్రేక్షకులు హృదయాలన్ను గెలుచుకున్న డ్రామా జూనియర్స్ 8వ సీజన్‌తో మరోసారి ప్రేక్షకులకు వినోదం పంచేందుకు సిద్ధమైంది. తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్‌లోని పిల్లల్లో దాగున్న నటనా ప్రతిభను వెలికి తీసే ఉద్దేశ్యంతో కొత్త సీజన్ని ప్రారంభిస్తోంది. ఈ షో ను ఎవర్గ్రీన్ ఎనర్జిటిక్ యాంకర్ సుధీర్ హోస్ట్ చేయనున్నారు. పిల్లల స్కిట్లకీ, సుధీర్ కామెడీ పంచులు, టైమింగ్ తోడైతే ప్రేక్షకులు కడుపుబ్బా నవ్వడం ఖాయం.

ప్రతిభ గల చిన్నారులను మరింత ప్రోత్సహించి వారిని ఆశీర్వదించేందుకు ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి, నటి రోజా న్యాయనిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. వరుస హిట్ సినిమాలతో సక్సెస్ఫుల్ డైరెక్టర్ గా రాణిస్తున్న అనిల్ రావిపుడి జీ తెలుగు డ్రామా జూనియర్స్ 8 షో ద్వారా




బుల్లితెరపై మొదటి సారిగా న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తూ చిన్నారుల బంగారు భవిష్యత్తుకు సూచనలు, సలహాలు ఇవ్వనున్నారు. ఇక, డ్రామా జూనియర్స్ సీజన్ 8 గ్రాండ్ లాంచ్ ఎపిసోడ్ ముఖ్య అతిథులుగా ప్రముఖ నటులు జగపతి బాబు, ఆమని హాజరై చిన్నారుల్లో మరింత ఉత్సాహం నింపనున్నారు. వీళ్ళ నటనా ప్రతిభ కనబరిచే అద్భుతమైన ప్రదర్శనలు, సరదా సంభాషణలతో డ్రామా జూనియర్స్ సీజన్ 8 ఘనంగా ప్రారంభం కానుంది.

ఇక, ఈ సీజన్లో పాల్గొనే చిన్నారులు రెండు జట్లు బాయ్స్ టీమ్, గర్ల్స్ టీమ్ గా తలపడనున్నారు. గర్ల్స్ టీమ్ కి యాంకర్ లాస్య, బాయ్స్ టీమ్ కి త్రినయని సీరియల్ తో జీ తెలుగు ప్రేక్షకులను అలరించిన నయని మెంటర్లుగా వ్యవహరిస్తున్నారు. మెంటర్ల సారథ్యంలో అలరించే స్కిట్స్ తో అంతులేని వినోదం పంచే ఈ కార్యక్రమాన్ని జీ తెలుగు వేదికగా ప్రతి శనివారం మీరూ తప్పకుండా చూడండి!

## ఈతను పాఠ్యాంశాలో చేర్చాలి

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 10:(నవభూమి ప్రతినిధి)** కేంద్ర విద్యాశాఖ ,రాష్ట్ర విద్యాశాఖలు ఈత ఒక సాధన అని తెలియచేస్తూ ఒక పాఠ్యాంశంగా చేర్చాలని మేడ్చల్ జిల్లా ఆర్.ఓకు వినతి పత్రం అందచేసిన సామాజిక కార్యకర్త ,పర్యావరణ ప్రేమికుడు రవీందర్ ముదిరాజ్.ఈత సాధన తెలియక ఈ వేసవి సెలవుల్లో వందలాది మంది విద్యార్థులు బావుల్లో చెరువుల్లో కాలువల్లో గుంతల్లో పడి చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ పాఠ్యాంశంలలో చేర్చి విద్యార్థులకు ఈత కూడ నేర్పించినట్లైతే సైన్స్ లో సోషల్ లో రెండు మార్కులు ఇచ్చే విధంగా ప్రభుత్వ జి.ఓ వచ్చే విదంగా ప్రయత్నించాలని ఆర్డీవోను కోరడం జరిగింది.వచ్చే వేసవికాలం సెలవుల్లో ఎంతోమంది విద్యార్థులు గ్రామాలకు వెళ్లి చనిపోయే ప్రమాదం ఉందని కావున రాష్ట్ర ప్రభుత్వానికి తెలియపరిచి ఈరోజు వరకు సుమారుగా రాష్ట్రవ్యాప్తంగా 700 మంది విద్యార్థులు చనిపోయినట్లుగా రికార్డు చెబుతున్నాయి కావున దీనిని శ్రద్ధగా తమరు ప్రభుత్వానికి తన భాణీ విన్నవిస్తారని ఆశించగా దానికి ఆర్.డి.ఓ స్పందిస్తూ డివో కి తెలియచేసి ఇది మంచి కార్యక్రమం అని దీన్ని



ప్రభుత్వాన్ని రికమండీ చేస్తానని హామీ ఇచ్చిన ఆర్.డి.ఓ.ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలంటే ఈత తప్పని సరి అని ఆదేశాలు జారీ చేస్తే ప్రతి ఒక్కరూ ఈత నేర్చుకొంటారని ఆశిస్తున్నాము

## కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఖమ్మం, నవభూమి ఏప్రిల్ 10:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్ అన్నారు. గురువారం మాజీ భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఖమ్మం నగరం 3టౌన్ అధ్యక్షుడు కొణతం లక్ష్మీనారాయణ అధ్యక్షతన రత్న గార్డెన్స్ లో జరిగిన సంఘటన పర్వ్ - సదస్యతా అభియాన్ సమావేశంలో మారుతి వీరభద్ర ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. 1980 ఏప్రిల్ 6న స్థాపించిన భారతీయ జనతా పార్టీ అంచెలంచెలుగా ఎదుగుతూ శాఖలుగా విస్తరిస్తూ ప్రధానమంత్రి బీమా యోజన ప్రధానమంత్రి సురక్ష యోజన , ప్రధానమంత్రి సుకన్యా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలను ప్రజలకు పరిచయం చేసిందని అన్నారు . అలాగే 370 ఆర్టికల్ రద్దుచేసి కాశ్మీరును భారతదేశంలో విలీనం చేసిందని , త్రిపుల్ తలాక్ చట్టాన్ని రద్దు చేసి మైనార్టీ సోదరీమణుల హక్కులను రక్షించిందని , అంత్యోదయ పథకం ద్వారా పేదలకు కడుపు నిండటానికి ప్రతి మనిషికి ఐదు కేజీల సన్న బియ్యం ఇస్తుందని కుటుంబ పాలనకు భారతీయ జనతా పార్టీ వ్యతిరేకమని , దేశ రక్షణకు జాతీయ సమైక్యతకు భారతీయ జనతా పార్టీ ఆశాకిరణమని కొనియాడారు

# మల్కాజిగిరి జిల్లా ఆసుపత్రిలో వంటశాలను తనిఖీ చేసిన కార్పొరేటర్



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి** :మల్కాజిగిరి జిల్లా ఆసుపత్రి లో వంటశాలను తనిఖీ చేసి రోగులకు వడ్డించే ఆహార పదార్థాల నాణ్యతను మల్కాజిగిరి కార్పొరేటర్ వి శ్రవణ్ పరిశీలించారు. మల్కాజిగిరి జిల్లా ఆసుపత్రి పై అనేక ఆరోపణ రావటంతో డివిజన్ కార్పొరేటర్ గురువారం ఆస్పత్రిలోని వంటశాల తో పాటు స్కానింగ్ వంటి వాటిని పరిశీలించారు. స్కానింగ్ వద్ద రోగులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని వీటిని పరిష్కరించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ కోరారు

# నిజాంపేట్ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి సిఎన్. రఘు ప్రసాద్ వార్డుల్లో విస్తృత పర్యటన

### అభివృద్ధి పనులకు రు.3,71కోట్ల రూపాయలు మంజూరు



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 10:(నవభూమి ప్రతినిధి)** పర్యటనలో భాగంగా పారిశుద్ధ్యం మెరుగుపరిచే ప్రక్రియలో భాగంగా వీధుల వెంట ప్రైవేటు ప్లాట్లల యందు ఉన్న నిర్మాణ వ్యర్థాలుసిడి వేస్ట్ జీ రాంకీ సంస్థ ద్వారా ఒక మెట్రిక్ టన్ సిడి వేస్ట్ ను 420/- రూపాయల వెచ్చించి ప్రాసెస్ చేయుటకు ను ఆదేశాలు జారీచేయడమైనది. బహిరంగ ప్లాట్ల యజమానులు తమ యొక్క ప్లాట్ లను చుట్టూతా కూడా టిన్ షీటింగ్ ద్వారా ప్రహరీ ఏర్పాటు చేసుకొని అనధికార సిడి వేస్టేజ్ డంపింగ్ ని అరికట్టి నగరపాల సంస్థకు సహకరించాలని లేనియెడల అట్టి ప్లాట్లలో నిలువ చేయబడిన సిఎన్డి వేస్టేజ్ ని నగరపాలక సంస్థ ద్వారా సేకరించి ప్రాసెస్ చేయబడి సదరు ఖర్చును సంబంధిత యజమాని ద్వారా వసూలు చేయుటయే కాక, జరిమానా కూడా విధించుటకు సూచించినది. ఎవరైనా తమకు చెందిన వేస్టేజ్ ను నేరుగా రామ్కీ సంస్థకు అప్పగించాలనుకున్నవారు ఈ దిగువ తెలుపబడిన ఫోన్ నెంబర్ను సంప్రదించవచ్చును 9100073437, Nasarulla, 9705433369, Bhupalreddy తదుపరి సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, స్మశాన వాటికలో సౌకర్యాల కల్పన నిమిత్తము పనులు చేపట్టుటకు గాను 3. 71 కోట్ల అంచనాతో అభివృద్ధి పనులు మంజూరు చేయనైనది

# గ్రామాల్లో నాణ్యమైన విద్యుత్

**ఎర్రుపాలెం, నవభూమి, ఏప్రియల్ 10:** గ్రామాల్లో నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నూతన విద్యుత్ పనులను చేపట్టినట్లు మండల పరిధిలోని పెద్ద గోపారం గ్రామపరిధిలో సుమారు 7 లక్షల రూపాయలవ్యయంతో విద్యుత్ పనులను చేసినట్లు ఏఈ అనూష తెలిపారు. గ్రామంలో కొత్తగా 35 కొత్త కరెంటు స్తంభాలను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక,విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క సూచనలతో 7 లక్షల రూపాయలతో గ్రామంలో సుమారుగా 35 కొత్త కరెంటు స్తంభాలు మరియు కొత్త లైన్లు ఏర్పాటు చేయడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు

# నిజాంపేట్‌లో జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్




**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 10:(నవభూమి ప్రతినిధి)** రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పెద్ద ఎత్తున పాదయాత్ర జై బాపూ, జై భీమ్,జై సంవిధాన్ అనే నినాదంతో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేర లికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తూ ప్రతి డివిజన్లకు కాలినడకతో ప్రజల మధ్యకు వెళ్లి మన దేశం గొప్పదనం మన రాజ్యాంగం గొప్పతనం తెలుపుతూ ప్రజలలో చైతన్యం కలిగిస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈరోజు 7వ రోజు ప్రగతి నగర్ 06,24,25 డివిజన్లో పాదయాత్ర కార్యక్రమం చేస్తూ ప్రజల మధ్యకు వెళ్లడం జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం గొప్పతనం తెలుపుతూ ప్రజలలో చైతన్యం కలిగిస్తున్న జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ అనే ఈ కార్యక్రమానికి మాతోపాటు మీరందరూ పాల్గొని మీ వంతు బాధ్యతను మీరు నిర్వహిస్తున్నందుకు ఎంతో గర్వపడుతున్నాము అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొలన్ వీరేందర్ రెడ్డి, చెట్ల దివాకర్, ఇంద్రజిత్ రెడ్డి, ఆవుల జగదీష్, రఫియా బేగం, కడియాల ఇందిరా, సీనియర్ నాయకులు కొలన్ జీవన్ రెడ్డి, రాజిరెడ్డి, వీరబాబు, వరగాని వాసు, మురళీకృష్ణ, మేడ శ్రీనివాస్, బిక్కన్ షా, రఫత్, పంగా శ్రీనివాసరావు, మల్లికార్జున్,నారాయణరెడ్డి, మహేష్, రాములు నాయక్,చిరంజీవి, ఏ రవీంద్ర, రమేష్, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, లింగాల గంగాధర్,ఏలూరి సత్య (నాని) విజయ్, శ్రీశైలం యాదవ్, మౌలేశ్వర రావు, శ్రీనివాసరాజు (మీసాల రాజు)మహిపాల్, రాము యాదవ్, ప్రవీణ్, రఘు, బాలాజీ, శ్రీరామ్ రెడ్డి,ఆలేటి శ్రీను, హరిబాబు, ప్రభాకర్ రెడ్డి,సత్తిరెడ్డి, బలవంత రెడ్డి, క్రాంతి, సురేష్, ఏవి రెడ్డి, భాస్కర్ రెడ్డి, సాయిరాజ్, మహమ్మద్, విష్ణు, ఆజాద్, రవికుమార్,లక్ష్మణ్, పితాని శ్రీనివాస్, గౌస్, శ్రీనివాస్, నాగరాజు యాదవ్, ఆంజనేయులు, వర్మ, సాగర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, రవీందర్, తులసీదాస్, నాగరాజు, రామానాయుడు, స్వరూప, రాజేందర్, జిత్తు, శ్రీదేవి, యశోద, గిరిజ కుమారి, కరుణ, సునీత, లక్ష్మి, ధనలక్ష్మి, రమ,నవ్య, సత్యవతి, విజయలక్ష్మి, సరితా రెడ్డి, వరలక్ష్మి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు ఐక్యంగా ఉద్యమించాలి: కదిలి రండి.. పోరాడుదాం

- ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ పిలుపు



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 10:(నవభూమి ప్రతినిధి)** జగదిరిగుట్ట రాష్ట్రీయ దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జేబీ రాజు ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ కు చెందిన వివిధ ప్రముఖ నాయకులకు జాతీయస్థాయిలో అనేకమందిని నియమించడం జరిగినది ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఐ ఎన్ టి యు సితెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల గణనను జరపాలని జనాభా పాతిపదికంగా నిధులు కేటాయించాలని ఎవరి వాట వారికి ఇవ్వాలని కేంద్రంలో బీసీ మంత్రి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి దేశంలోనే ఆదర్శంగా నిలిచి కులగణన జరిపి 42 శాతం రిజర్వేషన్ ప్రకటించడం అభినందనీయమని అన్నారు బిజెపి మోడీ ప్రభుత్వం వెంటనే ప్రతిపాదనను అమలు చేయాలని డిమాండ్ చేశారు జేబీ రాజు ఆదేశాలనుసారంతో రాష్ట్రీయ దళిత సేన ప్రధాన కార్యదర్శి వై బాలరాజు గారు ఈ క్రింది వారికి నియామక పత్రాలు అందజేశారు ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షుడు ఉద్యమకారుడు కార్మిక నాయకుడు ఏం జనార్ధన్ మరియు తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కాంగ్రెస్ నాయకురాలు ఆరు లక్ష్మీ గారికి రాష్ట్రీయ దళిత సేన మహిళా విభాగం జాతీయ అధ్యక్షులుగా నియమించడం జరిగింది అదేవిధంగా సామాజిక కార్యకర్త కూకట్పల్లికి చెందిన కే అశోక్ గారికి ఓబీసీ ఉపాధ్యక్షులుగా కార్యవర్గ సభ్యులుగా రత్నం రాయప్ప నియమించారు ఈ సందర్భంగా రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేమ్స్ జాతీయ మైనార్టీ అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ జాంగిర్ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బుధాల అమర్ బాబు కళాకారుడు శంకర్ మహిళలు పాల్గొన్నారు కార్యక్రమంలో పాల్గొన్న వారి అందరితో భారతదేశలౌకికప్రజాస్వామ్యాన్ని భారతదేశ రాజ్యాంగాన్ని కాపాడుతూ రాష్ట్రీయ దళిత సేన నిబంధనలను పాటిస్తానని వై బాలరాజు ప్రమాణ స్వీకారం చేయించారు

# మల్లంపేటలో రామచంద్రయ్య కాలనీ డ్రైనేజీ సమస్య





**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 10:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర స్పెషలాఫీసర్ ఏఈ ఇతర ఆఫీసర్లతో కలిసి మల్లంపేటలో రామచంద్రయ్య కాలనీ డ్రైనేజీ సమస్య గురించి వారిని తీసుకొచ్చి చూపించడం జరిగింది. వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దయచేసి డ్రైనేజ్ చెరువులో కల్పకుండా క్రాంతి నగర్ కాలనీ మీదేగా బొల్లారం ఐటిసి భద్రాచలం కంపెనీ మీదగా పాత నాలా ఉన్నది కాబట్టి ఆ నాలప్రకారంగా డ్రైనేజీ వాటర్ తీసుకోవాలని చెప్పడం జరిగింది. మండికుంట కొత్తగుంట చనన్చెరు డ్రైనేజీ రాకుండా చేయగలరని కోరుచున్నాము ఈ డ్రైనేజీ వలన మల్లంపేటలో స్కూల్ పక్కనే ఉంది పివిఆర్ మేడం కాలనీ రామచంద్రయ్య కాలనీ ఈ డ్రైనేజీ బారి నుండి తొలగించగలరని రామచంద్రయ్య కాలనీలో గల కాలనీవాసులు ఉమాదేవి కృష్ణవేణి సుజాత మాయ సుప్రియ స్వప్న మహాలక్ష్మి కవిత పద్మ నాగమణి రాణి మురళి వెంబడి ఆంజనేయులు

## ప్రాణ ప్రతిష్ఠ హెూమంలో పాల్గొన్న బిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరి







**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 10:(నవభూమి ప్రతినిధి)** గాజుల రామారం రావి నారాయణరెడ్డి నగర్ ప్రాంగణ గాలి పోచమ్మ బస్తి లో ఈరోజు నూతన శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ హెూమం ప్రత్యేక పూజలు ప్రాణ ప్రతిష్టకార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరి అధ్యక్షులు నరసింహ గోపాల్ నారాయణ శ్రీ విశ్వకర్మ సోదరులు జిల్లా ఓబీసీ మోర్చా ఉప అధ్యక్షులు లక్కోజి మురళి కృష్ణ శ్రీ విశ్వకర్మ అధ్యక్షులు మధు బుల్లెట్ శ్రీనివాస్ వైకుంఠం దళిరాజు మురళి సుందర్ రావు చిన్న మురళి. ఆచారి. రవి కోటేశ్వరరావు భాస్కర్ హనుమంతు రమణ భాను ప్రసాద్ శాంతారావు కిరణ్ గోవింద్ శ్రీనివాస్ జనార్ధన్ మహిళలు శారద లక్ష్మి భవాని విశ్వకర్మ సోదరులు పాల్గొన్నారు.

## 21,22తేదిలో శంషాబాద్‌లో బహిరంగ సభను జయప్రదం చేయాలి: మేడ్చల్ జిల్లా ఏఐటియుసి అధ్యక్షులు హరినాథ్ రావు




**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 10:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర 4 వ మహాసభల వాల్ పోస్టర్ ఈ రోజు జగద్గిరిగుట్ట భవన నిర్మాణ కార్మిక అడ్డా వద్ద విడుదల చేయడం జరిగింది ఏప్రిల్ 21,22 తేదీలలో శంషాబాదులో జరిగే బహిరంగ సభ ను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మికులు పెద్దఎత్తున తరలి రావాలని జయప్రదం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర నాయకులు ఏసురత్నం, ఎఐటియుసి భవననిర్మాణ కార్మిక సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు హరినాథ్ రావ్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జగద్గిరిగుట్ట భవననిర్మాణ సంఘం నాయకులు సామ్యూల్ , జంబూ,చారి పాల్గొనడం జరిగింది

# రోడ్డువేసిన అధికారులను, ఆక్రమణదారులను శిక్షించాలి

- అక్రమణ దాడులపై విజిలెన్స్
- అధికారులు చర్యలు తీసుకోవాలి
- మొగుళ్ల చెరువు,నాలా అక్రమాలపై జిహెచ్ఎంసి కమీషనర్‌కు ఫిర్యాదు చేస్తాం: ఆకులు సతీష్ టీమ్

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 10:(నవభూమి ప్రతినిధి)** గాజుల రామారాం సర్కిల్-26లో అద్భుతం జరిగింది సామీ! సర్వే నెంబర్ 148లో ఎవరూ లేని ఖాళీ స్థలంలో రోడ్డు వేసేశారు. అక్రమ ఆక్రమణదారుల కోసం సిసి రోడ్డు వేసి, లక్షల రూపాయల ప్రభుత్వ డబ్బును హాయిగా ఖర్చు పెట్టారు. అద్భుతం ఏంటంటే, ఈ రోడ్డు వేసిన తర్వాతే అక్రమ నిర్మాణాలు వచ్చాయి! ఇది ఏ మాయోన్మాదుల పనో, ఏ జీనియస్ అధికారి ఆలోచనో తెలీదు కానీ, ఈ రోడ్డు ఎవరుఆమోదించారుఎవరువేయమన్నారు.?ఇక్కడ ప్రజలు నిజంగా అవసరమైన కాలనీల్లో రోడ్లు, నీళ్లు, కరెంట్ కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తుంటే ఒక్క రూపాయి కూడా స్యాంక్షన్ కాద్. భూమి కబ్జాదారుల కోసం రాత్రికి రాత్రి రోడ్లు వేసి, పైసా లెక్క చూడకుండా ఖర్చు చేస్తారు. ఈ డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది? ఎమ్మెల్యే ఫండా? మంత్రి ఫండా? లేక స్పెషల్ కేటగిరీ ఫండా? ఎవరు బాధ్యులు ఈ సమన్వయానికి?ఇప్పుడు మనం ఆకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్, ఈశ్వర్ రెడ్డి, %అఅ%అరుణ్ రావు, చందు లాంటి వాళ్లతోకలిసిఅడుగుతున్నాం - ఈ అక్రమాలపై జిహెచ్ఎంసి విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ ఎందుకు దర్యాప్తు చేయదు? రోడ్డువేసినఅధికారులను, ఆక్రమణదారులను శిక్షించాలని ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? లేకపోతే, ఈ రోడ్డు కూడా ఆక్రమణదారుల సౌలభ్యం కోసమే వేసినట్లు అర్థం చేసుకోవాలా? జవాబు చెప్పండి సార్, లేకపోతే ఈ రోడ్డుని 'భూమి కబ్జా ధోభీ ఘాట్ ఎక్స్‌ప్రెస్ వే' అని పేరు పెట్టేద్దాం!"చివరగా కొసమెరుపు ఏమనగా డిప్యూటీ కమిషనర్ కానీ కానీ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలంటే జోనల్ కమిషనర్ ఆఫీస్ లో గణపతిని కలవాలని చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తుంది. మొగుళ్ల చెరువు నాలా బఫెలో ఆక్రమణ పై అక్రమ నిర్మాణం పై వచ్చే వారం జిహెచ్ఎంసి కమిషనర్ కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.









# ఆస్తిపన్ను వసూలుపై చూపిస్తున్న శ్రద్ధ మౌలిక వసతుల కల్పనలో ఎందుకు లేదు

- నిజాంపేట్ బిజెపి అధ్యక్షులు: బిక్ష పతి యాదవ్
- మౌలిక సదుపాయల కల్పనలు అధికారులు శ్రద్ధ చూపాలి



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 10:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో ఫైనాన్షియల్ ఇయర్ 2025-26 సంవత్సరానికి ఆస్తిపన్ను వసూలు షురువయ్యాయి.నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని గల్లికొక సమస్య ఉందని వాటిని పరిష్కరించండి , ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించండి అని అధికారులకు వివిధ వినతి పత్రాలు ఇచ్చిన రెస్పాన్స్ ఇవ్వని అధికారులు ఆస్తిపన్ను వసూలు కోసం మాత్రం ప్రజల దగ్గరికి వచ్చి 5శాతం రిబేట్ అందిస్తున్నాము మీ ప్రాపర్టీ టాక్స్ ని పే చేయండి, అభివృద్ధికి సహకరించండి అని ప్రకటనలతో పాటుగా వివిధ కాలనీలలో ప్రచారం కూడా చేస్తున్నారు . నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో 2025-26 ఆర్థిక సంవత్సరంకు అత్యధికంగా ప్రాపర్టీ టాక్స్ పన్ను వసూలు చేసి ఖజానా నింపడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ఇంటి పన్ను చెల్లింపులపై



5% రాయితీ కల్పించడం ప్రజలు స్వాగతిస్తున్నప్పటికీ ఆస్తి పనుల ద్వారావసులుఅయినటువంటి ఆ డబ్బును ప్రజల కనీస మౌలిక వసతులను మెరుగుపరచడానికి ఉపయోగించకుండా ఇతర పనులకు మళ్ళించడం సరియైన పద్ధతి కాదని గత ఆర్థిక సంవత్సరం 2024- 25 లో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించి దాదాపు 53 కోట్లు వసలైందని గతంలో మూడు గ్రామ పంచాయతీలుగా ఉన్న నిజాంపేట, బాచుపల్లి, ప్రగతి నగర్ కలిసి నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పడిన తర్వాత కూడా ఒకే ప్రాపర్టీ టాక్స్ వసూలు విధానం లేదని ఇప్పటికైనా నిజం పేట మున్సిపల్ కమిషనర్ ఒకే కార్పొరేషన్ ఒకే ప్రాపర్టీ టాక్స్ విధానాన్ని ప్రవేశపెట్టాలని గత పాలకమండలిలో దొంగ చాటుగా ప్రాపర్టీ టాక్స్ రేట్లు పెంచిందని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు బిజెపి ధర్నా చేస్తే అప్పటి పాలకమండలి లో ఉన్నటువంటి సభ్యులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని పేపర్ స్టేట్మెంట్లు ఇచ్చినటువంటి సభ్యులే ఇప్పుడు వాళ్లే ప్రాపర్టీ టాక్స్ను తగ్గించాలని వినతి పత్రాలు సమర్పించడం విడ్డూరంగా ఉందని అలాగే కార్పొరేషన్ మొత్తంలో గ్రంథాలయ పన్నును వసూలు చేస్తూ ఉన్నారు కానీ ఇప్పటివరకు ఆ గ్రంథాలయ నిర్మాణం ఎక్కడ ఉందో తెలియదని ఇప్పటికైనా ప్రజలపై భారం మోపకుండా ప్రాపర్టీ టాక్స్ రేట్లను తగ్గించడమే కాకుండా ప్రజా అవసరాలకు అవసరమైన వివిధ మౌలిక వసతులను కల్పించడంలో ఇక్కడ ఉన్న స్పెషల్ ఆఫీసర్ మున్సిపల్ కమిషనర్ చొరవ చూపాలని లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ డిమాండ్ చేశారు